క్లుప్తంగా

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి



మాట్లాడుతున్న ఎంపీడీఓ సరస్వతి

పరిగి: మండలంలోని జగనన్న లేఔట్లలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాల ఎంపీడీఓ సరస్వతి, హౌసింగ్ ఏఈ సునీత సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ కొడిగెనహళ్లి, మోదా, బీచిగానిపల్లి పంచాయతీల పరిధిలోని 5 లేఔట్లలో 329 ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. 80 శాతం నిర్మాణాలు వేగవంతంగా సాగుతున్నట్లు పేర్కొన్నారు. వివిధ దశల్లో ఉన్న నిర్మాణాలన్నీ జనవరి 31 లోపు పూర్తి కావాలని సూచించారు. జెడ్పీటీసీ శ్రీరామప్ప, స్పెషలాఫీసర్ ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

శుభకార్యంలో పాల్గొన్న ఎమ్మెల్యే

గోరంట్ల: పాలసముద్రం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు అంజనరెడ్డి కుమారుని వివాహ వేడుకలు మల్లాపల్లి సమీపంలోని రాధాకృష్ణ కల్యాణ మండపంలో జరిగాయి. ఎమ్మెల్యే శంకరనారాయణ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ పాటూరిశంకరరెడ్డి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీనరసింహ

పరిగి: చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అధికారులు సూచించారు. మండల కేంద్రంలోని 90 ఇండ్ల కాలనీలో గురువారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. సాంఘిక సంక్షేమ శాఖ అధికారి వీరనారాయణ, డిప్యూటీ తహసీల్దారు లక్ష్మీనరసింహులు హాజరై మాట్లాడారు. చదువుతోనే విజ్ఞానం పెంపొందుతుందని, ఫలితంగా చట్టాలపై అవగాహన వస్తుందని తెలిపారు. సర్పంచ్ లక్ష్మీదేవి, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు నరసింహులు, పోలీసులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లింపుపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

మడకశిర: ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించాలని కోరుతూ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి అవగాహన కల్పించారు. 2023–24లో ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సరాలకు చెందిన విద్యార్థులకు వచ్చే మార్చిలో పరీక్షలు జరుగనున్న విషయం తెలిసిందే. అయితే ఇంత వరకు 70శాతం మంది విద్యార్థులు మాత్రమే పరీక్ష ఫీజు చెల్లించారు. డిసెంబర్ 5 వరకు పరీక్ష ఫీజు చెల్లించడానికి గడువు ఉంది. వందశాతం మంది విద్యార్థులు పరీక్షలు రాసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు రావడంతో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు గ్రామాలకు వెళ్లి పరీక్ష ఫీజు చెల్లించని విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

ఇళ్ల నిర్మాణాల పరిశీలన



ఇళ్ల నిర్మాణం పరిశీలిస్తున్న ఏఈ

రొద్దం: మండల కేంద్రంలోని జగనన్న లేఅవుట్‌లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను హౌసింగ్ ఏఈ ఖజామైనుద్దీన్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సోని గురువారం పరిశీలించారు. బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నామని, అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని, నిర్మాణాలు వేగవంతం చేయాలని లబ్ధిదారులకు సూచించారు.

పేర్లు నమోదు చేసుకోండి

చిలమత్తూరు: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 15 నుంచి జరిగే క్రీడల్లో పాల్గొనేందుకు విద్యార్థులు పేర్లు నమోదు చేసుకోవాలని ఎంపీడీఓ నరేష్‌కృష్ణ గురువారం సూచించారు. క్రికెట్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పించాలని సచివాలయ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు సూచించామన్నారు.

మళ్లీ సీఎంగా జగనే..ఇదే ప్రజల ఆకాంక్ష

• వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్.దీపిక

హిందూపురం: కుటుంబం బాగుంటే సమాజం బాగుంటుందని తద్వారా రాష్ట్రం, దేశమంతా బాగుపడుతుందన్న ఆలోచనతో సీఎం వైఎస్ జగనన్న విప్లవాత్మకమైన సంస్కరణలు చేపట్టి అభివృద్ధికి బాటలు వేస్తున్నారని హిందూపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్.దీపిక అన్నారు. మున్సిపాల్టీ పరిధిలోని శ్రీకంఠపురంలో 8వ వార్డు కౌన్సిలర్ గిరి ఆధ్వర్యంలో గురువారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ పతాకం ఎగురవేసి నాలున్నరేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆయావార్డుల్లో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరించే బోర్డును ఆవిష్కరించరించారు. దీపిక మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా 2.50 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. కులమతాలకు అతీతంగా ర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమపథకాలు అందుతున్నాయన్నారు. జగనన్న మరోమారు సీఎంగా ఎన్నిక కావాల్సిన ఆవశ్యకత ఉందని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. నాలుగేళ్లలో 8వ వార్డులో డీపీటీ, నాన్ డీపీటీ కింద రూ.16.71కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, కాణిపాకం టెంపుల్ డైరెక్టర్ రవీంద్రుడు, జేసీఎస్ కన్వీనర్ శివశంకర్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే జగనన్న లక్ష్యం

హస్నాబాద్‌లో 30వ వార్డు కౌన్సిలర్ ఆసీఫ్‌వుల్లా అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. పార్టీ జెండాను ఆవిష్కరించి వార్డులో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు వివరించే బోర్డును ఆవిష్కరించారు. నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు వేణురెడ్డి, ఆసీఫ్‌వుల్లా మాట్లాడుతూ జగనన్న దేశంలోనే ఆదర్శ సీఎంగా గుర్తింపు పొందారన్నారు. జగనన్న మళ్లీ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. చెప్పారు. చంద్రబాబు బూటకపు హామీలతో మళ్లీ వస్తున్నాడని 'మీ అపద్ధాలు మాకు తెలుసు, నిన్ను నమ్మం బాబు' అని ప్రజలు అంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్, కౌన్సిలర్లు శివ, రామచంద్ర, మణి, షాజియా, లక్ష్మి, మల్లికార్జున, నాయకులు నాగరాజు, మహేష్, షఫీ, దాదు, బాబు, కోఆప్షన్ సభ్యులు కాంతమ్మ, రహమత్, జేసీఎస్ కన్వీనర్లు నౌషాద్, వార్డు ఇన్‌చార్జిలు చాందు, కవిత, దాదు, తిమ్మారెడ్డి, మస్తాన్, షాజహాన్ పాల్గొన్నారు.



హిందూపురం 8వ వార్డులో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న సమన్వయకర్త టీఎన్.దీపిక

మడకశిరరూరల్: గోవిందాపురంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరై వైఎస్సార్‌సీపీ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రామ సచివాలయ పరిధిలో నాలుగున్నరేళ్లలో రూ.14.09 కోట్లతో అభివృద్ధి పనులకు సంబంధించి బోర్డును ఆవిష్కరించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం సీఎం వైఎస్ జగన్‌తోనే సాధ్యమన్నారు. మరోసారి సంక్షేమ పాలనను ఆశీర్వదించి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎంపిక చేసుకోవాలన్నారు. రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని, సర్పంచ్ అనితాలక్ష్మి, ఎంపీటీసీ తాళికేరమ్మ, మండల కన్వీనర్ రామిరెడ్డి, తాలుకా బూత్ మేనేజర్ సత్యనారాయణరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రయాదవ్, మండల బూత్ మేనేజర్ మంజునాథ్, వివిధ కమిటీల సభ్యులు నాగభూషణరెడ్డి, నరేష్‌రెడ్డి, విశ్వనాథ్, రవికుమార్, చిత్రలింగప్ప, తిప్పారెడ్డి పాల్గొన్నారు.

అగళి: మండల పరిధిలోని నరసాంబుదిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ సరస్వతి, కృష్ణప్ప, ఎంపీటీసీ మంజుల పాల్గొని ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకు సంబంధించిన బోర్డు ఆవిష్కరించారు. నరసాంబుదిలో గ్రామ సచివాలయ పరిధిలో రూ.22 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, వైస్ ఎంపీపీ నిర్మలమ్మ, సర్పంచ్ శివకుమార్, జేసీఎస్ కన్వీనర్ మహేంద్రప్ప, శివన్న, సింగిల్ విండో అధ్యక్షుడు జయరామప్ప, కో ఆప్షన్ సభ్యులు నాసిర్, నాయకులు వెంకటస్వామి, రామన్న, రంగప్ప, మధు, హేమంతరాజు, హనుమంతరాయప్ప,లింగరాజు, బసవరాజు, రంగనాథ్, శీనప్ప, గంట నాగరాజు పాల్గొన్నారు.

గుడిబండ: మండలపల్లి-1 సచివాలయ పరిధిలో వైసీపీ మండల కన్వీనర్ డీఎల్ యంజారేగౌడ్ అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ శివకుమార్ హాజరై వైఎస్సార్‌సీపీ పతాకాన్ని ఆవిష్కరించారు. కోఆప్షన్ సభ్యుడు తౌసీఫ్, బీసీ సెల్ అధ్యక్షుడు పాండు తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి: కోడిపల్లి గ్రామంలో సర్పంచ్ మంజునాథ్ ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. పంచాయతీ పరిధిలో రూ. 30.40 కోట్లతో జరిగిన అభివృద్ధి పనులపై బోర్డును ప్రదర్శించారు. జెడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ నారాయణస్వామి, నాయకులు శంకరరెడ్డి, ఎస్ఎం.శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జీఎస్.మూర్తి, నాగభూషణ, అశోక్, రుద్రప్ప, నారాయణరెడ్డి, నరసింహులు, గంగాధర్, శ్రీరామప్ప, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ రూరల్: నాగలూరు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు రూ.27 కోట్లతో జరిగిన అభివృద్ధి పనులపై ఏర్పాటు చేసిన బోర్డును వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నాగలూరు బాబు ఆవిష్కరించారు. సర్పంచ్ సునందమ్మ, ఎంపీటీసీ రత్నమ్మ, నగర కార్పొరేషన్ డైరెక్టర్ నరసింహప్ప, సచివాలయ కన్వీనర్ శ్యాము నాయక్, నాయకులు రామ్మోహన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నాగరాజు, శివయ్య పాల్గొన్నారు.

రొళ్ల: కాకి గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ లక్ష్మమ్మ, ఎంపీటీసీ లక్ష్మమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నాగేంద్ర, వైస్ ఎంపీపీ రత్నమ్మ, మడకశిర మార్కెట్ కమిటీ సభ్యుడు శ్రీనివాస్, వైస్ సర్పంచులు రాజు, సీఎం ఘట్ట రవి, నాయకులు యర్రగుంటప్ప, గోవిందరాజు పాల్గొన్నారు.

అమరాపురం: హేమావతి గ్రామ సచివాలయం-2 పరిధిలోని కెంకర గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్, ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, సర్పంచ్ తిప్పేస్వామి, జేసీఎస్ ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి హాజరై వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అభివృద్ధి పనులకు సంబంధించి ఏర్పాటు చేసిన బోర్డును ఆవిష్కరించారు. కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ గగన, నాయకులు మంజునాథరెడ్డి పాల్గొన్నారు.

పరిగి: కొడిగెనహళ్లి పంచాయతీ పరిధి సచివాలయం -2లో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ప్రభాకర్, వైస్ సర్పంచ్ సాకమ్మ, ఎంపీటీసీలు చిక్కన్న, మారుతీరెడ్డి, జెడ్పీటీసీ శ్రీరామప్ప, ఈఓఆర్డీ శ్రీధర్, జేసీఎస్ మండల కన్వీనర్ గంగాధర్‌రెడ్డి పాల్గొన్నారు.



కొడిగెనహళ్లిలో జెండా ఆవిష్కరణ



రొళ్ల: కాకి గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు



గుడిబండ: మండలపల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



హిందూపురం: మాట్లాడుతున్న కౌన్సిలర్ ఆసీఫ్‌వుల్లా



మడకశిర: గోవిందాపురంలో సంక్షేమ పథకాల లబ్ధి బోర్డును ప్రదర్శించిన దృశ్యం



అగళి: నరసాంబుదిలో బోర్డు ఆవిష్కరణ



లేపాక్షి: కోడిపల్లిలో బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం



పెనుకొండ మండలం నాగలూరులో...



అమరాపురం:కెంకెరలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న సర్పంచ్ తిప్పేస్వామి

భక్త కనకదాస కీర్తనలు అజరామరం

హిందూపురం: భక్తితో భగవంతున్ని మెప్పించి దర్శించుకున్న మహనీయుడు భక్త కనకదాస అని హిందూపురం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త కురబ దీపిక అన్నారు. కనకదాస జయంతి పురస్కరించుకుని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద భక్తకనకదాస విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బస్టాండు వద్ద అన్నదానం నిర్వహించారు. ముద్దిరెడ్డిపల్లికి వెళ్లి కనకదాస విగ్రహానికి పూజలు చేశారు. దీపిక మాట్లాడుతూ కనకదాస తన సంకీర్తనలతో కుల వివక్షను రూపుమాపారన్నారు. కురబ సంఘ నాయకులు అంజలప్ప, అనిల్, శంకరప్ప, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అగళి: గ్యారగొండనపల్లి గ్రామంలో మహిళలు జ్యోతులతో ఊరేగింపు నిర్వహించారు. భక్త కనకదాస విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ బీదురమ్మ, కురుబ సముదాయ ప్రజలు పాల్గొన్నారు.

పావగడ: పి. రొప్పం గ్రామంలో కురుబ సామాజిక వర్గం ప్రజలు ఎంఏజి సర్కిల్‌లోని కనకదాస విగ్రహం వరకు ఊరేగింపుగా వెళ్లి నివాళులర్పించారు. మున్సిపల్ ముఖ్యాధికారి షంషుద్దీన్ కనక దాస విగ్రహానికి నివాళులర్పించారు. తాలూకా కార్యాలయంలో తహసీల్దార్ వరదరాజు కనకదాస చిత్ర పటానికి పూజలు చేసి ఘనంగా నివాళులర్పించారు.

పరిగి: చిన్నపల్లిలో కురుబ సంఘం ఆధ్వర్యంలో భక్త కనకదాసు చిత్రపటాన్ని ఊరేగించారు. మహిళలు జ్యోతులతో ఊరేగింపుగా వెళ్లి భక్త కనకదాసు విగ్రహానికి సమర్పించారు. మోదా పంచాయతీ పరిధిలోని పుట్టగూర్లపల్లిలో భక్త కనకదాసు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



హిందూపురంలో భక్తకనకదాస విగ్రహానికి నివాళులర్పిస్తున్న దీపిక



పావగడ: కనకదాస చిత్రపటానికి పూజలు



అగళి: జ్యోతులు మోస్తున్న మహిళలు



పరిగి: జ్యోతులతో ఊరేగింపు

పట్టణాభివృద్ధికి సహకరించండి

• చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ

మడకశిర: మడకశిర మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ కోరారు. మున్సిపల్ కౌన్సిల్ హాలులో గురువారం జరిగిన కౌన్సిల్ మీట్‌కు ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. కౌన్సిలర్లు చెప్పే సమస్యలను పరిష్కరించడానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అన్ని వార్డుల్లో తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణను మెరుగుపరచాలన్నారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలన్నారు. అన్ని వీధుల్లో సీసీ రోడ్లను నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. పలువురు కౌన్సిలర్లు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. పలు అంశాలను అధికారులు ప్రతి పాదించగా సమావేశంలో ఆమోదించారు. వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, వైస్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ, కమిషనర్ ప్రభాకర్‌రావు, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎన్ క్రిష్ణమూర్తి, ఫకృద్దీన్ పాల్గొన్నారు.

వార్డుల్లో పైప్‌లైన్లు వేయిస్తాం



మాట్లాడుతున్న చైర్మన్ ఫరూఖ్

పెనుకొండ రూరల్: స్థానిక నగర పంచాయతీలోని 1, 2, 3, 5, 15, 18 వార్డుల్లో అధునాతనమైన హెచ్‌డీపీఈ పైప్‌లైన్లు ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ అన్నారు. నగర పంచాయతీ కార్యాలయంలో గురువారం చైర్మన్ ఫరూఖ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిషనర్ మాట్లాడారు. మార్కెట్ యార్డు నుంచి రైల్వే స్టేషన్, డీఎస్పీ బంగ్లా ఎదురుగా ఉన్న కాలనీల్లో నీటి పైపులైన్లు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. రూ. 66 లక్షలతో నగర పంచాయతీలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. 20వ వార్డులో నీటి సమస్యను కౌన్సిలర్ భాస్కర్ నాయక్ ప్రస్తావించగా రెండు రోజుల్లో పరిష్కరిస్తామని చైర్మన్ హామీ ఇచ్చారు. 15 వార్డు కౌన్సిలర్ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఏఈ నాగేంద్ర ప్రజాసమస్యలు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. అనంతరం ప్రతి వార్డుకూ 20 చెత్త సేకరణ తోపుడు బండ్లు, అదనంగా మరో ఐదు తోపుడుబండ్ల కొనుగోలుకు సభ్యులు ఆమోదం తెలిపారు. వైస్ చైర్మన్లు నందిని, సునీల్ పాల్గొన్నారు.

అక్రమ మద్యంపై చర్యలు

సోమందేపల్లి: కర్ణాటక మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారంతో సోమందేపల్లిలోని గీతా నగర్‌లో సెబ్ పోలీసులు గురువారం సోదాలు నిర్వహించారు. ఇద్దరు వ్యక్తులు షెడ్డు ఏర్పాటు చేసి మద్యం తాగడానికి సదుపాయాలు కల్పించినట్లు గుర్తించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ రెహనా తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో నాడు-నేడు పనులు

మడకశిర: అంగన్‌వాడీ కేంద్రాల్లో సదుపాయాల కల్పనకు నాడు-నేడు కింద ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ జయచంద్ర తెలిపారు. ఎస్‌వైటీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నియోజకవర్గంలోని 5 మండలాల ఎంఈఓలు, సీడీపీఓలు నాగమల్లేశ్వరి, పద్మావతి, అంగన్‌వాడీ కార్యకర్తలతో ఆయన సమావేశమై నిధుల వివరాలు వెల్లడించారు. నిధులతో అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు తదితర వసతులు కల్పించాలన్నారు.



మాట్లాడుతున్న జయచంద్ర

నేడు 'వై ఏపీ నీడ్స్ జగన్'

మడకశిరరూరల్: మండలంలోని గౌడనహళ్లిలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ కవిత, సర్పంచ్ పుట్టమ్మ తెలిపారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి హాజరుకానున్నారని తెలిపారు.

రొళ్ల: ఎం.రాయాపురం గ్రామంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నాగేంద్ర తెలిపారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి హాజరవుతారన్నారు.

అమరాపురం: కె.శివరంలో శుక్రవారం 2 గంటలకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్ తెలిపారు.

రైతు సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయం



చైర్‌పర్సన్ ఫిర్దోస్‌బాను, వైస్ చైర్మన్ మహేంద్ర రెడ్డితో ప్రమాణస్వీకారం చేయిస్తున్న యార్డు ఇన్‌చార్జ్ కార్యదర్శి కిషోర్ కుమార్ చిత్రంలో వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దీపిక

• నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక
• అట్టహాసంగా 'పురం' మార్కెట్ యార్డు చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం

హిందూపురం: రైతుల సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త టీఎస్.దీపిక అన్నారు. హిందూపురం వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్‌పర్సన్‌గా నియమితులైన ఫిర్దోస్‌బాను ఖలీల్, వైస్ చైర్మన్ మహేంద్రరెడ్డి, పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవం గురువారం మార్కెట్ యార్డు ప్రాంగణంలో అట్టహాసంగా జరిగింది. రైతులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులతో కలిసి ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ నుంచి మెయిన్‌రోడ్డు, రైల్వేరోడ్డు మీదుగా భారీ ర్యాలీగా యార్డు ప్రాంగణానికి చేరుకున్న అనంతరం కౌన్సిలర్ శివ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కమిటీ సభ్యులతో యార్డు ఇన్‌చార్జి కార్యదర్శి కిషోర్ కుమార్ ప్రమాణ స్వీకరణ చేయించారు. టీఎస్.దీపిక మాట్లాడుతూ బీసీ, ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలకు సీఎం జగన్ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని భావించిన సీఎం జగన్..రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. యార్డు నూతన చైర్మన్ ఫిర్దోస్‌బాను, వైస్ చైర్మన్ మహేంద్రరెడ్డిలు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ యార్డు అభ్యున్నతికి తమవంతు కృషిచేస్తామన్నారు. రైతులు, వ్యాపారులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనీ, మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి, పార్టీ నాయకులు చౌళూరుమధుమతి రెడ్డి మాట్లాడుతూ మిర్చి, చింతపండు ఎగుమతులకు దేశంలోనే కాకుండా ఆసియాలోనే అత్యంత ప్రాధాన్యత ఉన్న ఈమార్కెట్ యార్డుకు చైర్మన్‌గా మహిళను నియమించడం మహిళలకు సీఎం జగన్ ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమన్నారు. రానున్న ఎన్నికల్లో జగనన్నకు తోడుగా నిలిచి వైఎస్సార్‌సీపీని గెలపించాలన్నారు. నాయకులు గుడ్డంపల్లివేణురెడ్డి, వాల్మీకి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర, వైఎస్సార్‌సీపీ నాయకుడు బాబురెడ్డి, ఎంపీపీ పురుషోత్తంరెడ్డి, ఆర్‌కె ఖలీల్ పాల్గొన్నారు.

ఇదేమి వైద్యం

• వ్యాధి నయం కాకపోగా బాలుడి వంటిపై మచ్చలు
• ప్రైవేటు వైద్యుల నిర్లక్ష్యం
• కుటుంబ సభ్యుల ఆందోళన



మంచాన పడ్డ బాలుడు

అనంతపురం క్రైం: వైద్యం కోసం బాలున్ని ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చగా మరిన్ని వ్యాధులకు గురయ్యాడని, ఇది వైద్యుల నిర్లక్ష్యమేనని ఆరోపిస్తూ బాధితుడు కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. ఈఘటన గురువారం అనంతపురంలోని కమలానగర్‌లో జరిగింది. వివరాలు...శ్రీసత్యసాయి జిల్లా, పెనుకొండ మండలం గుట్టూరు గ్రామానికి చెందిన వెంకటేష్, సాయిశ్వరీ దంపతుల కుమారుడైన పదేళ్ల బాలుడు ప్రవీణ్ 20 రోజుల క్రితం కళ్లు తిరిగి కింద పడిపోయాడు. దీంతో కమలానగరలోని శశి న్యూరో, స్కిన్ హాస్పిటల్‌కు తీసుకువచ్చారు. డాక్టర్ శశి వైద్య పరీక్షలు చేసి 20 రోజులకు సరిపడే మందులు ఇచ్చి పంపారు. అయితే బాలుడు కోలుకోక పోగా ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తోంది. దీంతో తిరిగి హాస్పిటల్‌కు వచ్చారు. మహిళా వైద్యురాలు పరిశీలించి మరిన్ని మందులిచ్చింది. దీంతో బాలుడికి శరీరంపై మచ్చలు రావడంతో బెంగళూరు తీసుకెళ్లారు. అనంతపురంలో ఇచ్చిన మందుల కారణంగానే అలర్జీ వచ్చిందని అక్కడి వైద్యులు నిర్ధారించారు. 20 రోజులు అక్కడే వైద్యం అందించారు. చికిత్స కొనసాగించేందుకు చేతిలో చిల్లిగవ్వలేక బాలుడిని తీసుకుని సొంతూరుకు చేరుకున్నారు. పెద్దల సలహాతో శశిన్యూరో కేర్‌కు తెచ్చారు. రూ.4లక్షలు ఖర్చు చేసినా బాలుడి ఆరోగ్యం కుదుట పడలేదని, మీ నిర్లక్ష్యం వల్లనే బాలుడి ఆరోగ్యం క్షీణించిందని ఆరోపిస్తూ ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మాట్లాడారు.బాలుడి పరిస్థితిని చూసి జిల్లా వైద్యాధికారి ఈ.బీ దేవికి సమాచారం ఇచ్చారు. వైద్యాధికారులు వచ్చి బాలుడికి ఇచ్చిన మందులు, అందించిన చికిత్సలపై బాలుడి కుటుంబ సభ్యులతో వివరాలు సేకరించారు. చావు బతుకుల మధ్య ఉన్న తమ బిడ్డను రక్షించుకునేందుకు మార్గం చెప్పాలని బాధిత కుటుంబ సభ్యులు వైద్యాధికారులకు విన్నవించారు. రిపోర్టులు పరిశీలించి చెబుతామని వైద్యులు తెలిపారు. కాగా ఆస్పత్రి యాజమాన్యంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని బాలుడి కుటుంబ సభ్యులు తెలిపారు.